# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 316 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 29-12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.


# మన్మోహన్ సింగ్ కు తుది వీడ్కోలు





## నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

-మిగతా 2 లో





## సంక్రాంతి నుంచి రైతు భరోసా

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్

-మిగతా 2 లో




## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

- పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్
- తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

**హైదరాబాద్,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు,

-మిగతా 2 లో



## 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

- జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం
- దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి
- 91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం
- టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి

**తిరుమల,**
తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో

-మిగతా 2 లో



## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- -ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- -యువతకు హరీష్ రావు పిలుపు
- -మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

**హైదరాబాద్,**
యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి

-మిగతా 2 లో

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు



- ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని

-మిగతా 2 లో



## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత

-మిగతా 2 లో

## తెలుగు భాషను కాపాడుకుందాం

- ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు



**విజయవాడ,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ

-మిగతా 2 లో

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

(మొదటి తరువాయి)

డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. ‘సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం‘ అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

(మొదటి తరువాయి)

వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది

వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. - ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

(మొదటి తరువాయి)

చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం‘ అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. ‘హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది.

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి తరువాయి)

స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పాలని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు.

## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

(మొదటి తరువాయి)

అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

(మొదటి తరువాయి)

రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్ ౖ÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో డ్రగ్స్ నిర్ములన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం

(మొదటి తరువాయి)

తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.‘తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. ‘ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది‘ అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ‘తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసెలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలుగు పంచాంగం 29/12/2024, ఆదివారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:49
సూర్యాస్తమయం: సాయంత్రం 5:47
**తిథి:**
కృష్ణ పక్ష చతుర్దశి
ప్రారంభం: డిసెంబర్ 29 ఉదయం 3:32
ముగింపు: డిసెంబర్ 30 ఉదయం 4:01
**నక్షత్రం:**
జ్యేష్ఠ: డిసెంబర్ 29 రాత్రి 11:22 వరకు
మూల: డిసెంబర్ 29 రాత్రి 11:22 నుండి డిసెంబర్ 30 రాత్రి 11:57 వరకు
**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 2:08 నుండి 3:48 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 5:13 నుండి 6:01 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:56 నుండి 12:40 వరకు
**అశుభ సమయాలు:**
రాహు కాలం: సాయంత్రం 4:24 నుండి 5:47 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:18 నుండి 1:40 వరకు
దుర్ముహూర్తం: సాయంత్రం 4:19 నుండి 5:03 వరకు
వర్జ్యం: రాత్రి 10:19 నుండి 11:57 వరకు

# యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**- మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ**
**- హాజరైన మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న**



**షాద్ నగర్,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు నైపుణ్యతను ఇస్తే మంచి అవకాశాలు యువతకు లభిస్తాయి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కీల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కీల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ కు శిక్షణ అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేకుండా ఉండడానికి సదరు సంస్థ నిర్వాహకులు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గాలు ఉద్యోగాలు ఇస్తుండడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ వెసులుబాటు గురించి గ్రామాల్లో తాము కూడా చదువుకున్న యువతీ యువకులకు సమాచారం తెలియజేస్తామని తద్వారా ఎంతోమంది ఈ ఉపాధి శిక్షణ పొంది లాభపడతారని సూచించారు. ప్రభుత్వ సహకారం కూడా ఈ సంస్థకు ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకప్పుడు పాలమూరుకు చెందిన కార్మికులు కనిపిస్తారని, సమస్యకు పరిష్కారం చూపేలా, ఉమ్మడి జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించేలా పారిశ్రామికవేత్తలు ఉద్యోగ విప్లవా నికి నాంది పలకారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వేలాది ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే ఇచ్చామని అన్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, ఉపాధి కేంద్రాల ఏర్పాటుద్వారానే ఇది సాధ్యమన్నారు. ఇందుకు అనుగుణంగా పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు యువతకు సహకారం అందించాలనికోరారు. కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఇదేస్ఫూర్తితో ఈ ప్రాంతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడి స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనేక సంస్థల ద్వారా యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నామని, నిరుద్యోగులు ఉద్యోగ అన్వేషణలో సమయం వృథా చేయకుండా, ప్రతికుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కీల్ డెవలప్మెంట్ యువతకు ఇస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు..

# పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ అండ



**తలకొండపల్లి, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మల్టిపుల్ ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ సందడి నరేందర్ రెడ్డి సమకూర్చిన రూ. 25వేల విలువగల పది ఫ్యాన్ లను లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కండె ఓంకారం అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఎప్పుడూ అండగా ఉంటుందని లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కండె ఓంకారం అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులకు, పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఎప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. గతంలో లైన్స్ క్లబ్ సభ్యులు మోహన్ రెడ్డి ఈ పాఠశాలకు రూ. 50,000 విరాళం అందజేసినట్లు తెలిపారు. లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో పాఠశాలకు వాటర్ ట్యాంకులు, బెంచీలు అందజేసినట్లు జిల్లా చైర్మన్ కండె ఓంకారం వివరించారు. ఉన్నత పాఠశాలకు 10 ఫ్యాన్లను అందజేసినట్లు క్లబ్ పిఆర్వో పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డి. మోహన్ రెడ్డి, పండగ అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, పిఆర్వో పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయులు క్రాంతి కుమార్, రాజేశ్వర్ రెడ్డి, కబీర్, పాండు, కృష్ణ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మార్కెట్‌లో ఇంటిగ్రేట్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు



**కల్వకుర్తి, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనిలా (వావిలాల సంజీవ్ కుమార్) వైస్ చైర్మన్ దేశినేని పండిత రావు ఆధ్వర్యంలో, మార్కెట్ కమిటీకి రూపురేఖలు మార్చేందుకు వినూత్న ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కొత్త ఇంటిగ్రేట్ కూరగాయల మార్కెట్ ఏర్పాటుపై ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు చర్చించడం జరిగింది. మొత్తం కూరగాయల మార్కెట్‌ను నూతన భవనంలో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పనులు చేపట్టి రైతులకు సౌకర్యంగా ఉండేలా ఇంటిగ్రేట్ మార్కెట్ పనులు చేపడతామని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతిదీ టోకెన్ సిస్టమ్ ద్వారా నిర్వహించాలని, కూరగాయలు ఉదయం 6 గంటల వరకు మార్కెట్లోకి రావాలని, పల్లీలు, శనిగలు, కందులు, బబ్బర్ల యజమానులు 12 గంటల వరకు వేలంపాట ముగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పల్లి వ్యాపారస్తులు కలసి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మని లా, వైస్ చైర్మన్ దేశినేని పండిత రావులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**-అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన చేగు భద్రప్ప**
**-ఆంజనేయస్వామి దేవాలయ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్**



**షాద్ నగర్,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, ఎంసాని రమ నర్సింలు ఆధ్వర్యంలో భజన భక్త బృందం సభ్యులు భక్తుల సమక్షంలో ఆవిష్కరించి అందరికీ అందజేశారు. అదేవిధంగా ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నం గోపాల్ రెడ్డి దేవాలయంలో అన్నదానానికి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం షాద్నగర్ పట్టణానికి చెందిన చేగు భద్రప్ప దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నరసింహులు, గూదే వసంతరావు, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, సికేరా రమేష్, అన్నారం రఘు గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిఫార్సు లేఖలపై టీటీడీ కీలక ప్రకటన!

**-వీఐపీ బ్రేక్ దర్శనాలకు 10 రోజుల పాటు నో సిఫార్సు లేఖలు**
**-జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు**
**-వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలోనే ఈ నిర్ణయమన్న ఈఓ శ్యామల రావు**




**తిరుపతి,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలకు పది రోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపింది. అంతేగాక ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించింది. వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈఓ శ్యామల రావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన ఈరోజు డయల్ యువర్ టీటీడీ ఈఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కూడా ఈఓ మాట్లాడారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూ. 300 విలువ చేసే 1.40లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. జనవరి 8 నుంచి 19వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే జనవరి 7న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో వృద్ధులు, మహిళల పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఈఓ శ్యామల రావు తెలుపుతూ.. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# లక్షల మందిని ఆత్మ జ్ఞానులుగా మార్చిన పత్రీజీ













**-పత్రీజీ ధ్యాన మహాయాగం-3లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**-మనకు శరీరంతో పాటు ఆత్మ కూడా ఉంది**

**-బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కూతురు పరిణిత పత్రీ**

**మహేశ్వర పిరమిడ్ అభివృద్ధిలో లక్ష్మణరావు ప్రాత గొప్పది**

**-పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి**

**కడ్తాల్(కైలాసపురి), డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బోధన్ షక్కర్ నగర్ లో పుట్టిన పత్రీజీ అందరిలో ఒకడిగా, మైత్రేయ బుద్ధుడిగా, సామాన్యుడిగా ఉంటూనే లక్షల మందికి ఆత్మ జ్ఞానాన్ని బోధించారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కడ్తాల్ కైలాసపురిలో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహా యాగంలో ఎమ్మెల్యే హాజరై ప్రసంగించారు. యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా అలరించాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి వివరించి ధ్యానులకు యోగా, ధ్యానంపై చక్కటి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చైతన్య, మాస్టర్ తేజాలు అధ్భుతంగా వేదపఠనం చేసి ధ్యానులకు చక్కటి వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు సంగీత నాధ ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. మనకు శరీరంతో పాటు ఆత్మ కూడా ఉందని ధ్యానం చేసి ప్రతి ఒక్కరు అనుభవపూర్వకంగా తెలుసుకోవాలని పత్రీజీ కూతురు పరిణత పత్రీ పేర్కొన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ వీడియో సందేశాన్ని అందరికి అర్థమయ్యే విధంగా వివరించారు. పత్రీజీ మధ్యే మార్గం గురించి అనునిత్యం సూచించారని, ఇంట్లోనే గురుకులం ఉండాలని, తల్లిదండ్రులే జ్ఞానవంతులు, సత్యం తెలిసినవారు. అయితే ఆ ఇళ్లు గురుకులంతో సమానమని తెలియజేసారని వివరించారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ లక్ష్మణ్ రావు పాల్గొని తన సందేశాన్ని ఇచ్చారు. ఈ భూమి మీద ఇప్పటివరకు ఏ గురువు కూడా తాను గురువును కాదు అని చెప్పలేదని. ఒక బ్రహ్మర్షి పత్రీజీ మాత్రమే చెప్పారని గుర్తుచేసారు. దైవత్వం, మానవత్వం, రాక్షసత్వం మనలో ఉన్నాయని, హింసాను వీడితే మానవత్వం, ప్రేమతత్వం వల్ల దైవత్వం వస్తుందని చెప్పారు. మనకు ఏదీ ఇస్తే అది తిరుగి వస్తుందని అది ప్రకృతి ధర్మమని తెలియజేసారు. అనంతరం పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ ఇంత అధ్భుతంగా అభివృద్ధి చెందడంలో లక్ష్మణరావుది ముఖ్య ప్రాత వుందని కొనియాడారు. అనంతరం లక్ష్మణ్ రావును ఘనంగా సన్మానించారు. పిఎస్ఎస్ఎం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ జేజే.నారాయణ, అనంతపురం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ రవిశంకర్, పీఎంసీ మేనేజంగ్ డైరెక్టర్ ఆనంద్, ప్రకాశం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీల్ పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. తమ జిల్లాలో కొనసాగుతున్న ధ్యాన ప్రచారం గురించి, తాము చేస్తున్న కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే తమ ధ్యాన అనుభవాలను తెలియజేసారు. పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా, ములుగు జిల్లా, రంగారెడ్డి జిల్లా, సూర్యాపేట జిల్లాల పిరమిడ్ మాస్టర్లు రాజలింగ్, రఘుపతి, నర్సింగ్ రాజు, సిద్దపూర్యప్రకాశ్ రావు, వెంకటేశ్వర్లు, పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు. తమ జిల్లాలో కొనసాగుతున్న ధ్యాన, జ్ఞాన కార్యక్రమాల గురించి, భవిష్యత్తులో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి తెలియజేసారు. అనంతరం ఈ జిల్లాల పిరమిడ్ మాస్టర్లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతలో మంచి స్ఫూర్తిని కలిగిస్తున్నారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. యువకులు మూస పద్దతిలో వెళుతున్నారని అన్నారు. ధ్యానం ద్వారా మనకు దేంట్లో టాలెంట్ ఉందో, ఎందులో ఇష్టం ఉందో తెలుస్తుందని తెలిపారు. అనంతరం సృజన వేణుగోపాల్ రెడ్డి తన ధ్యాన అనుభవాలను వివరించారు. అ తర్వాత మోటివేషనల్ స్పీకర్ వివేక్ చంద్ర, మ్యానిఫెస్టేషన్, ఆలోచనలు, కొత్త సంవత్సరంలో పెట్టుకోవాల్సిన లక్ష్యాల గురించి అధ్భుతంగా వివరించి ధ్యానులు, యువకుల్లో చక్కని స్ఫూర్తిని నింపారు. సీనియర్ మాస్టర్స్, గ్లోబల్ మాస్టర్స్ పాల్గొని అధ్భుతమైన సందేశాలను ఇస్తున్నారు. పిఎస్-ఎస్ఎస్ఎ అకాడమీకి చెందిన శివరామప్ప పాల్గొని ప్రసంగించారు. బ్రహ్మర్షి పత్రీజీ చిన్న చిన్న మాటలతో అధ్భుతమైన సందేశాన్ని అందించారని తెలిపారు. మనమంత దివ్వస్వరూపాలమని, ఆత్మ స్వరూపాలమని తెలియజేసారు. ఇప్పుడు మానవులకు కావాల్సింది భౌతిక సంపద కాదని ఆధ్యాత్మిక సంపద కావాలని సూచించారు. విద్యావ్యవస్థను సంస్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం పిఎస్ఎస్ఎస్ఎ అకాడమీ ద్వారా వెలుబడిన ఆధ్మాత్మిక పుస్తకాలను పరిణిత పత్రీ, శివరామప్పలు ఆవిష్కరించారు.

# విలీనంపై భగ్గుమన్న బలిజపల్లి గ్రామస్తులు

**-ప్రజల అభీష్టం మేరకు నివేదిక పంపుతాము**

**-డివిజనల్ పంచాయతీ అధికారి పల్లా రఘునాథ్ రెడ్డి**





**వనపర్తి,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

పెద్ద మందడి మండల పరిధిలోని బలిజపల్లి గ్రామపంచాయతీ విలీన వదంతులపై గ్రామస్తులు భగ్గుమన్నారు. గత నాలుగైదు రోజులుగా బలిజపల్లి గ్రామపంచాయతీని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేస్తున్నారనే వదంతులతో గ్రామస్తులు ఒక్కటై నిరసన దీక్షలకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శనివారం బలిజపల్లి గ్రామపంచాయతీలో డిపిఓ, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారిల నేతృత్వంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామసభ ఏర్పాటు చేయడంతో ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉండే బలిజపల్లి గ్రామస్తులంతా తమ గ్రామ పంచాయతీని కాపాడుకునేందుకు ఒకరోజు ముందే గ్రామానికి చేరుకొని మూకుమ్మడిగా గ్రామ సభకు హాజరై అధికారుల సూచనల మేరకు గ్రామ పంచాయితీ విలీనం కాకుండా చేతులెత్తి మద్దతు పలికారు. ప్రజల అభీష్టం మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని అక్కడికి వచ్చిన అధికారులు తేల్చి చెప్పడంతో విలీన ప్రక్రియ ఇక నిలిచిపోయినట్టేనని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రఘునాథ్ రెడ్డి.ఎంపీడీవో సద్గుణ. ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ జయంతి. గిరిజ.అశ్వద్ధామ రెడ్డి. శశి వర్ధన్ రెడ్డి. సతశిలా రెడ్డి. సంజీవరెడ్డి. మరియు వార్డు సభ్యులు. మహిళలు. యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు పోలీస్ బంధువస్తుగా కొత్తకోట సిఐ రాంబాబు. పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి. రేవెల్లి ఎస్సై రాము. మరియు ఖిల్లా ఘన పూర్ఎస్సై తో పాటు పోలీస్ బందోబస్తు స్పెషల్ టీం తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధ ఏడాదిగా 2025




**న్యూఢిల్లీ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసిటీఈ) 2025ను కృత్రిమ మేధ (ఏఐ) సంవత్సరంగా ప్రకటించింది. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో కృత్రిమ మేధను మిళితం చేయాలని, విద్యార్థులను ఆ రంగంలో నిపుణులుగా మార్చాలని నిర్ణయించింది. ఈ నెలాఖరులోపు కృత్రిమ మేధ అమలు ప్రణాళికను సమర్పించాలని దేశవ్యాప్తంగా తన పరిధిలోని 14 వేల విద్యాసంస్థలకు ఏఐసిటీఈ లేఖ రాసింది.

## మాజీ ప్రధానికి నివాళులర్పించిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా



**చారకొండ, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఈరోజు జూపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్దలు సమక్షంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ ముస్తఫా (ముజ్జు బాయ్) మాట్లాడుతూ, "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా పనిచేయడం జరిగింది. ఆయన సేవలు స్మరించుకుంటూ, భారతదేశానికి మరియు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు," అని అన్నారు. "సంస్కరణలకు పెట్టింది పేరు, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్," అని ముస్తఫా కొనియాడారు. తెలంగాణ రావడానికి ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి. ప్రధాని ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకము ప్రవేశపెట్టిన కార్యక్రమం," అని వివరించారు. ఈ కార్యక్రమంలో కమాలుద్దీన్ భగవాన్, జాంగిర్ బాలయ్య, జాంగిర్ గుండాల్ వెంకటయ్య, బ్రహ్మచారి అహ్మద్ ఖలీల్, దశరథం నారయ్య, ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అవగాహన సమావేశం



**ఊర్కొండ, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఊర్కొండ మండల మహిళా సమైక్య కార్యాలయంలో మండల పరిధిలోని అన్నిగ్రామాల వివోఏ లతో సమావేశం జరిగింది. సంవత్సరాల నిండిన 60 సంవత్సరాలు లోపు వయస్సు గల మహిళలందరిని స్వయం సహాయక సంఘాలతో చేర్చుకొని, ప్రణాళిక ఏర్పాటు చేయడం, అవగాహన కల్పించడం జరిగింది. మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చర్యల గురించి సూచనలు అందించారు. ఈ సమావేశంలో సంతోష్ ఏపిఎం, సునీల్ రెడ్డి, బాలచంద్రయ్య సిసి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**హైదరాబాద్, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

1ఎం1బి-8వ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ, యునైటెడ్ నేషన్స్ న్యూయార్క్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబు మరియు ఐటిఈ సి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ తో టాస్క్ - సివోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదం చేసే ఉద్దేశంతో కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న స్కిల్ సెంటర్ పై చర్చ జరిగింది. అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన తదితర అంశాల గురించి కూడా విస్తృతంగా చర్చించారు.



## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

-పర్యావరణానికి పెద్ద నష్టం.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

**"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"**

## జిల్లెల్లగూడలో జగద్గురువు వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ



**జిల్లెల్లగూడ, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ చెరువుకట్టపై జగద్గురువు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి హాజరయ్యారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడు. ఇలాంటి మహానుభావుల విగ్రహాలు భక్తులకు స్ఫూర్తిని అందిస్తాయి," అని అన్నారు. కార్యక్రమంలో మీర్‌పేట 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ కమిటీ సభ్యులు, బీజేపీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భక్తుల మధ్య వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారి పూజా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన ఎర్రోళ్ల రాఘవేందర్



**కడ్తాల్, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రములో రెండు రోజులపాటు టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల శ్రేయస్సు కోసం ఉద్యమాలు కొనసాగాలి. గ్రామ పంచాయతీ ఉద్యోగుల బాధలను ప్రభుత్వం గమనించి సమస్యలను పరిష్కరించాలి." అని హితవు పలికారు. సమావేశంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. "వర్ధిల్లాలి ప్రజా ఉద్యమాలు," అంటూ నినాదాలు చేస్తూ సమ్మె ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నామని, కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలని చెప్పారు. పీహెచ్సిలలో ప్రసవాల సంఖ్య పెరిగాక పోవడానికి గల కారణాలు ఏంటని ఆరా తీశారు. వచ్చే నెల నుంచి పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పదికి తగ్గొద్దని చెప్పారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్ఎంపీలు అందరితో సమావేశం నిర్వహించాలని, వారు ఇవ్వాల్సిన సేవలు ఏంటి, వారు ఏ రకమైన సేవలు అందిస్తున్నారు అనే అంశంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో, ఆర్ఎంపీల వద్ద ప్రెగ్నెన్సీ కేసులు ఎన్ని నమోదు అవుతున్నాయి అనే విషయాలను తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని డిఎంహెచ్వోకు సూచించారు. అదేవిధంగా జనవరి లోపు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి, పి వోలు ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

### -సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య కార్యదర్శి గా భాస్కర్



**వనపర్తి,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ.రాజు,సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్.రాఘవేందర్ లు అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ.రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్ రాఘవేందర్ లు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ పిలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు.సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.బి సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గం తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య,కార్యదర్శిగా జి.భాస్కర్, కోశాధి, కారిగా. నవీన్, అసోసియేట్ ఉపాధ్యక్షులుగా. అంజనేయులు ,సహాయక అధ్యక్షులు .వెంకటలక్ష్మి, చరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ.ఆనంద్ కుమార్,జాయింట్ కార్యదర్శిగా. సత్యనారాయణ, జి.వికాస్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వసంత, వీణ రాణి, ప్రచార కార్యదర్శిగా.మన్యం కొండ, కార్యవర్గ సభ్యులుగా.స్వాతి, బి.శివయ్య, ఎండి.సలీం పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్

### -ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటాను అంటున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**ఫరూక్ నగర్,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా,ఫరూక్ నగర్ మండలం,రాయికల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన వడ్ల జయమ్మ కుటుంబ సభ్యులు వడ్ల పద్మయ్య మరియు వడ్ల వెంకటయ్యలను కలిసి వారిని పరామర్శించి, వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన రాయికల్ కుమ్మరి శ్రీనివాస్.. జయమ్మ మరణించడం వారి కుటుంబానికి తీరని లోటు అని, అంత ఆరోగ్యంగా అందరితో కలుపుగోలుగా ఉండే ఆమె సడెన్ గా మరణించడం రాయికల్ గ్రామంలో అందరినీ ఆశ్చర్యానికి లోనుచేసింది. తన గ్రామంలో ఎవరికి ఏమైనా నేనున్నాను అని భరోసా ఇస్తున్నాను అని ఆయన అన్నారు. జనన మరణాలు ఎవరి చేతుల్లో ఉండవని, సర్వం భగవంతుడి నిర్ణయం అని ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో రోహిత్ యాదవ్, సందీప్, వంశి, భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రాయితో.. అపర కోటీశ్వరుడు



**సిడ్నీ, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జీవితంలో కొన్నిసార్లు ఊహించని, ఆశ్చర్యకరమైన ఘటనలు చోటుచేసుకుంటాయి. అలా ఏం జరుగుతుందో ఊహించలేం. ఉదాహరణకు, ఆస్ట్రేలియాకు చెందిన ఓ నిరుపేద రాత్రికి రాత్రి కోటీశ్వరుడు అయ్యాడు. అయితే, ఈసారి అతనికి లాటరీ తగిలింది కాదు, ఓ రాయి కారణమైంది. డేవిడ్ హెూల్ అనే వ్యక్తి 2015లో ఓ పార్క్‌లో ఎర్రటి రంగుగల బరువైన రాయిని కనుగొన్నాడు. దాని లోపల బంగారం ఉంటుందని భావించి, రాయిని పగలగొట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. చివరికి, ఈ రాయిని మెల్‌బోర్న్ మ్యూజియమ్‌కి తీసుకెళ్లి పరిశోధన చేయించారు. అక్కడ పురాతత్వ శాస్త్రవేత్తలు, ఈ రాయి బంగారం కంటే వేల రెట్లు విలువైనదని గుర్తించారు. డేవిడ్ హెూల్ కనుగొన్న ఈ అరుదైన రాయి ఒక ఉల్క. దీని పేరు మేరీబోరో. 17 కిలోల బరువున్న ఈ రాయి 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం నాటి. నికెల్, ఐరన్ మూలకాల మిశ్రమంతో ఉన్న ఈ రాయి అంగారకుడు (మార్స్), బృహస్పతి (జూపిటర్) మధ్య ఉన్న ఉల్క బెల్ట్ నుంచి భూమికి చేరినదని విశ్లేషిస్తున్నారు. ఈ ఉల్క ద్వారా సౌరవ్యవస్థలో అంతుచిక్కని రహస్యాలను అధ్యయనం చేయవచ్చు. ఈ ఆవిష్కరణను పురాతత్వ శాస్త్రవేత్తలు నిజమైన సంపదగా పేర్కొంటున్నారు. డేవిడ్ హెూల్ అందుకు అందించిన ఉల్క విలువ ట్రిలియన్ డాలర్లు వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో ఇప్పటివరకు 17 అరుదైన ఉల్కలను గుర్తించిన పరిశోధకులు, డేవిడ్ హెూల్ కనుగొన్న మేరీబోరో ఉల్కను అత్యంత విలువైనదిగా ప్రశంసిస్తున్నారు.

## దానం నాగేందర్ చొరవతో సెవరేజ్ అండ్ వాటర్ 17 లక్షలు నిధులు కేటాయింపు



**హైదరాబాద్,డిసెంబర్28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ దానం మంత్రి నాగేందర్ సర్వీస్ అండ్ వాటర్ బాక్స్ జిఎం తో మాట్లాడి 17 లక్షలు నిధులు కేటాయించారు. నవనిర్మానగర్ రోడ్ నెంబర్ 71 జి లో డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, సైడ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రాజు కాలనీవాసులు ఏ అశోక్ కుమార్, కిషన్, ఎండి మక్తల్, ఎండి అక్బర్, వెంకటేష్, శివ, కె.శ్రీనివాస్, శి. మూర్తి జరిగింది.

## మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు మరణం సమాజానికి తీరని లోటు

-టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి..



**హైదరాబాద్,డిసెంబర్28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవ రావు (జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టీ) తుది శ్వాస విడిచారు. వారి భౌతిక కాయాన్ని రేపు (ఆదివారం) ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ వారికి విద్యార్థుల పరిశోధనల కోసం అందజేయడం ఆదర్శనీయం. వారి నేత్రాలను లయన్స్ క్లబ్ వారికి ఇవ్వటం జరుగుతుంది. పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించారు.హక్కుల కార్యకర్తగా, రాష్ట్ర నాయకునిగా వారు అందించిన సేవలను సమాజం చిరకాలం గర్వించదన్నారు. మాధవరావు మరణం సమాజానికి తీరని లోటు. వారి మరణం పట్ల తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సి.హెచ్ అనిల్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి జోహార్లు అర్పిస్తున్నది

## చైనా సరిహద్దుల్లో ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



**లేహ్, డిసెంబరు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చైనా సరిహద్దుల్లో ఉన్న పాంగాంగ్ సరస్సు ఒడ్డున భారత సైన్యం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించింది. శౌర్యపరాక్రమాలు, దూరదృష్టికి శివాజీ మహారాజ్ చిహ్నమని సైన్యాధికారులు తెలిపారు. 'ఛత్రపతి శివాజీ మహారాజ్ వలె మహానుభావులు సైనికులకు స్ఫూర్తినిచ్చే వ్యక్తులుగా నిలుస్తారు," అని సైన్యంలోని ఫైర్ అండ్ ఫ్యూరీ కోర్ అధికారులు పేర్కొన్నారు. 14,300 అడుగుల ఎత్తులో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు సైన్యం వెల్లడించింది.

## ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన పీఎస్ఆర్ యూత్ నాయకుడు మహేష్

**పాలేరు ఆర్సీ 28డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలేరు నియోజకవర్గానికి చెందిన పీ ఎస్ ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఖమ్మం ఎంపీ పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదాన్ని ఎంపీ కి అందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఎంపీకి మహేష్ తెలిపారు.

# ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందుకున్న ఓరుగంటి వెంకటేశ్వర్లు.





**హొసూర్, డిసెంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, సామాజిక సేవ, సమాజాభివృద్ధికి ఓరుగంటి వెంకటేశ్వర్లు చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ చేసింది. అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి, ప్రజా రవాణాను ప్రోది చేయడానికి మరియు ఈ ప్రాంతంలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి వెంకటేశ్వర్లు చేసిన అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. ఈ అవార్డు ప్రదానోత్సవం 28న తమిళనాడులోని హొసూర్‌లోని హిటెల్ హిల్స్‌లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీచే నిర్వహించబడింది, ఇక్కడ వెంకటేశ్వర్లు సమాజానికి చేసిన సేవకు అధికారికంగా గుర్తింపు పొందారు. సంవత్సరాలుగా, వెంకటేశ్వర్లు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ఐటీ పార్క్ ఏర్పాటుతో సహా, ఈ ప్రాంతం యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే వివిధ ప్రాజెక్టులను కలిగి ఉంది. ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో రైలు అనుసంధానం కోసం ఆయన చేసిన ప్రయత్నాలు సమాజానికి సంబంధించిన క్లిష్టమైన రవాణా అవసరాలను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తున్న శుభపరిణామం. ఇంకా, వెనుకబడిన వర్గాలు మరియు చాలా వెనుకబడిన వర్గాల కోసం అతని పని రాజకీయ మరియు వ్యాపార కార్యకలాపాలలో వారి






భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ వారి సాధికారత కోసం భరోసా ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలు మరియు అనాథ శరణాలయాలకు మద్దతుగా సామాజిక బాధ్యత కార్యక్రమాలతో పాటు విద్యార్థి మరియు మహిళా సాధికారత కోసం వెంకటేశ్వర్లు యొక్క అంకితభావం సామాజిక సంక్షేమం పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తున్నారు. ఈ గుర్తింపు పొందడం నాకు చాలా గౌరవంగా ఉంది మరియు నా సంఘం నుండి నాకు లభించిన మద్దతు చాలా కృతజ్ఞతలు" అని వెంకటేశ్వర్లు అన్నారు. "సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఈ అవార్డు నాకు స్ఫూర్తినిస్తుంది" అని అన్నారు. ఇక్కడ వెంకటేశ్వర్లు సమాజానికి చేసిన సేవకు అధికారికంగా గుర్తింపు పొందారు, దయచేసి ఓరుగంటి వెంకటేశ్వర్లుని ం91-9849577636 లేదా ov@lasyainfotech.com లో సంప్రదించండి

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా మరియు అందెల

-ప్రపంచమంతా పేరుగాంచిన గొప్ప కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి

- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

-సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి - శ్రీరాములు అందెల



**జిల్లెలగూడ,28 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ కట్టపై నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి కేవలం కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి కాదు, అంతకు మించి గొప్ప సంఘసంస్కర్త, హిందూ ధర్మ పరిరక్షకులు అని అన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త, విపత్తులో మునిగిన హిందూ సమాజాన్ని రక్షించడానికి ఆ విధాత సృష్టించిన హిందూ ధర్మ రక్షా కవచమే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని, ఈ సందర్భంగా స్వామి వారిని స్మరించుకుంటూ మనమందరం సమసమాజం బాటన నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, విగ్రహ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, స్థానిక కార్పొరేటర్లు కరుణానిధి, చెవ్వ శ్రవణ్, అనిత ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విక్కీ సాగర్, బీజేవైఎం నాయకులు అమరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ



**/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు.శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ ,అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం,డాక్యుమెంట్లు,సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసుకున్నారు.ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని,అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని,లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని,ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.